APTEL/2009/29308

స్నేహిత

# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

బుధవారం 11-06- 2025

సంపుటి : 16 | సంచిక : 200 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4 epaper.expresstelugudaily.com

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్

మిగతా 2లో..



ఢిల్లీలో సీఎం రేవంత్

# మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

## కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ

### కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు

### పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి

మిగతా 2లో..



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్



2లో

ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలకు రక్షణ

## లేకుండా పోయింది

హోంమంత్రి అనిత ఇందుకు బాధ్యత వహించాలి

కొమ్మినేని అరెస్ట్ దారుణం: మాజీమంత్రిరోజా

2లో



## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



2లో

అంతర్జాతీయ సినీ సిటీగా

## హైదరాబాద్ అభివృద్ధి

ఈ మేరకు తొణమే డిపిర్ సిద్దం చేయాలి

మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని

మిగతా 2లో..

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు

గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి

ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క



2లో

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష

2లో



పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను

### అవమానించిన అమిత్ షా

'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్



**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో

మిగతా 2లో..



మరోమారు రాజాసింగ్

## హాట్ కామెంట్స్

జూబలీ హిల్స్ ఉప ఎన్నికపై అప్పడే రాజకీయాలు

సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ

మిగతా 2లో..

## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

అనంత జిల్లాల్లో ఘటనలపై సిఎం చంద్రబాబు సీరియస్

పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం



2లో

## కక్షసాధింపు చర్యలతో బాబు ప్రభుత్వం

కొమ్మినేని అరెస్ట్ ఇందులో భాగమే

అత్యాచార ఘటనలపై చర్యలు ఏవీ

ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ విమర్శలు

2లో





## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

**గజ్వేల్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీ జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బ్యారేజీల ప్రధాన అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండటంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజ్ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

**అన్నమయ్య,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పును మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలకు ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)
అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది

**అమరావతి,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆంధ్రప్రదేశ్ లో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి రోజా తెలిపారు. అధికారంలో ఉన్నవాళ్లే అరాచకాలు చేస్తున్నా హోంమంత్రి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మంగళవారం రోజా మీడియాతో మాట్లాడారు. మహిళలపై దాడులు జరుగుతుంటే పవన్ స్పందించడం లేదన్నారు. హామీలు వదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, రెడ్‌బుక్ పేరిట అల్లకల్లోలం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలపై దాడులు జరుగుతుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పట్టించుకోవలేదన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసు రావుపై తప్పుడు కేసు అరెస్ట్ చేశారని రోజా ధ్వజమెత్తారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్షగట్టారని, అందుకే అరెస్ట్ చేశారని విమర్శించారు. జూన్ 6న డిస్కషన్ జరిగితే కొమ్మినేని క్షమాపణలు చెప్పారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ లండన్ వెళ్తే మంత్రి నారా లోకేష్ తప్పుడు వ్యాఖ్యలు చేశారని, మూర్తి రేణుకా చౌదరి, బిఆర్ నాయుడు మాట్లాడిన మాటలపై ఎందుకు కేసు పెట్టలేదని రోజా ప్రశ్నించారు. ఏపీలో మహిళలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతున్న పరిస్థితిని ఆమె ఆవేదనతో వివరించారు. హోంమంత్రి వంగలపూడి అనిత పనితీరుపై మండిపడుతూ.. ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఏపీలో ఇప్పుడు మహిళలకు రక్షణే లేదు. హోంమంత్రి అనిత మహిళలను కాపాడలేని పరిస్థితిలో ఉన్నారు. అలాంటి హోంమంత్రి పదవి ఆమె ఎందుకు చేపట్టారు..? మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకుండా.. జగన్, భారతీ లని విమర్శించేందుకే ఆ పదవిని తీసుకున్నారా..? అంటూ రోజా తీవ్ర విమర్శలు చేశారు. అలాగే ఆమె అనంతపురం జిల్లా ఘటనను ప్రస్తావిస్తూ.. 'అక్కడ మైనర్ బాలికపై నెలల తరబడి 14 మంది టీడీపీ నేతలు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ అమానవీయ ఘటనకు కారణం కూటమి ప్రభుత్వమే. అయినా ప్రభుత్వం చొరవ చూపడం లేదు. బాధితులకు న్యాయం లభించడంలేదని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ స్పందించకపోవడాన్ని రోజా తప్పుపట్టారు. మహిళలపై హింస పెరిగినా, పవన్ స్పందించడం లేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ ముగ్గురూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందించకుండానే నిద్రపోతున్నారు. మౌనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇక ప్రముఖ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు పై పెట్టిన కేసులపై కూడా రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రాష్ట్ర ప్రజల మనసులో నిలిచిపోయేలా నిజాలను మాట్లాడే జర్నలిస్టు. అలాంటి వ్యక్తిపై అక్రమంగా కేసులు పెట్టడం బాధాకరం. ఇది మీడియా స్వేచ్ఛపై దాడి అని అభిప్రాయపడారు.అలాగే కొమ్మినేని చాలా గోప్పవ్యక్తి అని, ఆయనపై కేసు పెట్టడం దారుణం అంటూ ప్రస్తావించారు. జగన్, భారతీ క్షమాపణలు చెప్పాలని కూటమీ నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. రేణుకా చౌదరీ జగన్ ను దారుణంగా దూషించారు.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటిపేజీ తరువాయి)
అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి




అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు-చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

## మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)
నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్‌ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్‌ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్‌ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్‌ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది.

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు.జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

(మొదటిపేజీ తరువాయి)
ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు.ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

## పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)
ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు-వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

## కక్షసాధింపు చర్యలతో బాబు ప్రభుత్వం

**అమరావతి,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మా ప్రభుత్వ హయాంలో అవినీతి రహిత, పారదదర్శక పాలన అందించాం.. విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం.. కానీ, చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోంది.. రెడ్ బుక్ పాలనతో ప్రభుత్వాన్ని అస్తవ్యస్తంగా మార్చారు అంటూ సోషల్ మీడియా వేదికగా ఏపీ సర్కార్‌పై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థుడు చంద్రబాబు.. ప్రజలను పూర్తిగా మోసం చేశారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి ప్రజల దృష్టి మళ్లించటానికి రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు..సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి అరెస్టు చేశారు.. చట్టానికి విరుద్ధంగా రాజకీయ కక్షసాధింపునకు దిగారు.. టీవీ చర్చలో జరిగిన దానికి కొమ్మినేనిని బాధ్యులను చేయటం ఏంటి? అప్పటికీ ఆయన చర్చను పక్క దారి పట్టకుండా నియంత్రించారు.. కానీ, చంద్రబాబు ఒక కుట్రతో దాన్ని వక్రీకరించారని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం సాక్షి మీడియా కార్యాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా దాడులను ప్రోత్సాహించారు. మహిళల గౌరవాన్ని కాపాడతామని చెబుతూ వారితోనే దాడులు చేయించారు. రాష్ట్రంలో ఈ ఒక్క సంవత్సరంలోనే 188 లైంగిక దాడులు, 15 హత్యాచార సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు.. అనంతపురం జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ గిరిజన విద్యార్థిని హత్య చేసి డెడ్‌బాడీని అడవిలో పడేశారు.. మరోచోట 14 మంది టీడీపీ కార్యకర్తలు 9వ తరగతి చదువుతున్న దళిత బాలికపై ఆరు నెలల పాటు- గ్యాంగ్ రేప్ చేశారు. ఆమె గర్భవతి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. రాజకీయ ఒత్తిడి, పోలీసుల నిర్లక్ష్యం వలన బాధితురాలి కుటుంబం రోడ్డున పడింది. మహిళలు, చిన్నారులను రక్షిస్తామన్న చంద్రబాబు వారికి ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు.. పైగా ఆడవారిని అడ్డం పెట్టుకుని రాజకీయ కక్షసాధింపునకు దిగటం చంద్రబాబుకే చెల్లింది అంటూ వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.

## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

**అమరావతి,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# కంగ్టి పశు వైద్యశాలను తనిఖీ చేసి విచారణ చేసిన జిల్లా పశువైద్య మరియు జంతు సంరక్షణ అధికారులు





- జిల్లా జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ శెట్టి (ఎఫ్‌ఏసి)
- విచారణకు హాజరైన పశు కాపరులు, గొర్ల కాపరులు రైతులు
- విధి నిర్వణలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ ముస్తాక్ పై చర్య తీసుకోవాలి

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో ఉన్న పశువైద్య శలను తనిఖీ చేసి పశువుల కాపరులతో కలిసి వివిధ సమస్యల పైన విచారణ చేయడం జరిగింది. కంగ్టిలో వెటర్నరీ రెగ్యులర్ డాక్టర్ తోపాటు కాంపౌండర్ అటెండర్ లను నియమించాలి.పశువులు మరియు గొర్రెలకు ఎలాంటి మందు కొరత లేకుండా చూడాలి.విధి నిర్వణలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ ముస్తాక్ పై చర్య తీసుకోవాలి.కంగ్టి గ్రామస్తులు పశువుల కాపరుల ఆధ్వర్యంలో జిల్లా విచారణ అధికారి జాయింట్ డైరెక్టర్ జెడి వినతి పత్రం అందించారు.వివరాల్లోకి వెళితే గత నెల 26వ తేదీన బర్రె నీళ్లు తాగడం లేదని మేత మెయ్యడం లేదని కంగ్టిలోనీ వెటర్నరీ వైద్యశాలకు తీసుకెళ్తే అక్కడ డాక్టర్ లేకపోవడం అటెండర్ ఎవరు కూడా లేకపోవడం చూసి జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అలాగే పశువుల ప్రాణాలు పణంగా సమయానికి రాని పశువైద్యాధికారిపై రైతుల తాళం వేసి ఉన్న వైద్యశాల చికిత్స లేక పడి పోతున్న పశువులు వర్షాకాలం ప్రారంభ దశలోనే పశువులు వైరల్ జ్వరాలు, గర్భస్రావాలు,కాళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడు తున్నాయి. కానీ ఈ తరుణంలో కంగ్టి మండల పశువైద్యశాల సేవలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పశువైద్యాధికారి ఎప్పుడో వస్తారు, ఎప్పుడో వెళ్లిపోతారు వారికి సమయపాలన అంటే తెలియదని జిల్లా అధికారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మా పశువులు చనిపోతున్నాయి, కానీ డాక్టర్ కనిపించడంలేదు. ఇవే పరిస్థితులు అయితే మన పశువులను ఎవరూ కాపాడలేరు అంటూ పలువురు బాధితులు వాపోయారు.అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు వైద్యసిబ్బంది అజాగ్రత్త, బాధ్యతాహీన వైఖరిని గమనించాలని కోరడం జరిగింది. ఇప్పటికైనా పశు వైద్యాధికారి మీద క్రమశిక్షణా చర్యలు తీసుకొని పశు కాపరులకు న్యాయం చేయాలని జిల్లా అధికారికి కోరడం జరిగింది. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో వందలాది పశువులు జబ్బుల బారిన పడ్డాయని సమాచారం ఇవ్వడం జరిగింది. ఇలాంటి సమయాల్లో పశువైద్య సేవలు కీలకం. కనీసం అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి.లేకపోతే ఇది ఘోర నిర్లక్ష్యంగా పరిగణించాలి అని సార్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సత్వర చర్యలు చేపట్టాలి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పశు సంవర్ధన శాఖ తక్షణమే విచారణ జరిపి,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని విన్నవించుకోవడం జరిగింది. కార్యక్రమంలో కంగ్టి పశువులు గొర్రెల కాపరులు గ్రామ ప్రజలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంచిన కాంగ్రెస్ నాయకులు

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో మంగళవారం రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ వీర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ అధ్వర్యంలో పంపిణీ చేశారు.లబ్ధిదారులు చౌట్ ఉప్పల్ చిన్న లింబయ్య 29 వేలు, గణపురం సూదర్శన్ 60 వేలు,దర్మాట్ల వెంకవ్వ 42 వేలు,రాజుల గంగాధర్ 13 వేలు,సుర రుచిత 14 వేల 5 వందల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల యువజన అధ్యక్షులు ప్రవీన్ వీరు, గ్రామశాఖ అధ్యక్షులు నరేందర్,సీనియర్ నాయకులు జనార్దన్ యాదవ్,యువజ నాయకులు సాగర్,తేజ, లబ్దిదారులు పాల్గొన్నారు.

# గొల్ల కుంట తండా ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి ప్రొసీడింగ్స్ ఎంపీడీవో చంద్రశేఖర్ అందజేశారు. సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రజా పాలనలో దం ఖాస్తు చేసుకున్న కుటుంబాలను అర్హులను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి,ఎంపీఓ లింగప్ప,గొల్ల కుంట తండా గ్రామ సెక్రెటరీ ప్రియాంక,బలరాం,కేతావత్ జైపాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# అనారోగ్యంతో మరణించిన మొగులయ్య కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి ఆసరాగా ఉంటుందని గ్రామ యువకులు తల కొంత ఆర్థిక సహాయాన్ని సేకరించి వారి కుటుంబానికి పెద్దల సమక్షంలో అందించడం జరిగింది. మోమిన్ పెట్ మండల పరిధిలోని యేన్కేపల్లి గ్రామానికి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి 37, 700 రూపాయలను గ్రామములో సేకరించి వారి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .ఇటీవల అనారోగ్యముతో బాధపడుతూ మృతి చెందిన మొగులయ్య గ్రామంలో పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ విధులు నిర్వహించాడు. గ్రామంలో ప్రతి ఇంటినుంచి చెత్త సేకరించడం జరిగింది.అలాగే గ్రామం పరిశుభ్రంగా ఉండడానికి కృషి చేశాడని ఏదో ఒకవిధంగా గ్రామంలోని ప్రజలందరికీ ఉపయోగ పడిన మొగులయ్య అనారోగ్యానికి గురయ్యి మరణించడం బాధాకరం అని అన్నారు.ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని వారికి ఏ కష్టం వచ్చిన అందరం సహకరిస్తామని గ్రామస్తులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెంటయ్య రామయ్య, కె.మనెయ్య, ఎల్లయ్య, మల్లయ్య,నర్సింలు, సురేందర్, వినోద్,నర్సింలు,శ్రీనివాస్, అనిల్,కిష్టయ్య, దుర్గయ్య, రవికుమార్,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని ఏపీ డిప్యూటీ సీఎం

నందికొట్కూర్ మండల పరిధిలోని కొణిదెల గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన మాట తప్పని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసి నందుకు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేకించి మీడియా సమావేశంలో మంగళవారం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా నందికొట్కూర్ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర,ఎమ్మెల్యే గిత్త జయసూర్య మీడియా సమావేశంలో, మాట్లాడుతూ..ఇటీవలే ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచర్లలో ఫాం పాండ్స్ కు శంకుస్థాపన వచ్చినప్పుడు 2019లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నిధులు మంజూరు చేయవలసిందిగా డిప్యూటీ సీఎం కోరడం జరిగిందన్నారు.అయితే తన సొంత ట్రస్టు నుంచి రూ.50 లక్షల నిధులను ఈ గ్రామానికి కేటాయిస్తానని.నాతో మాట్లాడి కొణిదెల గ్రామా అభివృద్ధికి అధికారులకు చెప్పి ప్రభుత్వ పథకాలన్నీ ఈ ఊరి ప్రజలకు అందేలా చూస్తానని పవన్ కల్యాణ్ ఇవాళ హామీ ఇచ్చారన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని అధికారులని ఆదేశించారు. త్వరలోనే కొణిదెల గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటిస్తానని ఎమ్మెల్యే మీడియాతో చెప్పారు.





# ఘనంగా సంకినేని జన్మదిన వేడుకలు

**సూర్యాపేట,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి హాజరై సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు ధరవత్ బాలు నాయక్,మంగతా నాయక్, మాదారపు అనిల్ రావు,రమేష్ నాయక్,శివ నాయక్, శ్రీకాంత్ నాయక్,నర్సిహ్మ నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి సీనియర్ జర్నలిస్టుపై అక్రమ కేసు ఎత్తివేయాలి



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుపై అక్కడి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారు. దీనిపై తెలంగాణలో జర్నలిస్టులు ఉవ్వెత్తున నిరసనలు తెలుపుతున్నారు. ఇందులోని భాగంగా మంగళ వారం సిరికొండ మండల కేంద్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు పై అక్రమ కేసు ఎత్తివేయాలని జర్నలిస్టులు, ప్రజా సంఘాలు,వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సిరికొండ ఎస్ఐ రామ్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భారీ వర్షాలు ఈదురు గాలుల నేపథ్యంగా మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సిరికొండ ఎస్ఐ ఎల్ రామ్ సూచించారు. వర్షాలు ఈదురుగాలులతో రోడ్లపై చెట్లు పడితే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలన్నారు.రోడ్లపై గుంతలు ఏర్పడి నీరు నిలుచు ఉంటే వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని చెప్పారు. అత్యవసర సమయంలో 8712659857 మరియు 8712659748,100 నంబర్లకు కాల్ చేయాలన్నారు. చెరువులు కుంటలు పారే వాగులోకి పిల్లలను వెళ్ళనీయొద్దని తల్లిదండ్రులకు ఎస్ఐ రామ్ సూచించారు.

# తప్పిన పెను ప్రమాదం...!

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని మూటపెల్లి గ్రామ సమీపంలో ఉన్న వంతెన దగ్గర స్కార్పియో వాహనం అదుపు తప్పి వంతెన కిందికి వెళ్ళిపోయింది. వాహనంలో ఉన్న రాజస్థాన్ కి చెందిన ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. 2024 మార్చి నెలలో ఈ సమస్య గురించి స్నేహిత ఎక్స్ ప్రెస్ పేపర్ నందు వార్త వచ్చి సంవత్సరకాలం అయినా కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా ఆ వంతెనకు ఇరువైపులా ఎలాంటి కంచె నిర్మాణం చేపట్టలేదు.ఇకనైనా స్థానిక నాయకులు స్పందించి అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రమాదవశాత్తు రాయి పైన పడి బాలిక మృతి






- గిర్మాపూర్ గ్రామ శివారులో జరిగిన ప్రమాద ఘటన
- పొలంలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు రాయి పైన పడి బాలిక మృతి
- మృతి చెందిన బాలిక ఉషనాయక్ తాండ గ్రామానికి చెందిన వైష్ణవిగా గుర్తింపు
- తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు..దర్యాప్తు ప్రారంభం
- పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మేకలు మేపడానికి వెళ్లి ఓ పొలంలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు ఓ పెద్దరాయి పైన పడిఓ బాలిక మృతి చెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామ శివారులోని ఉషనాయక్ తండా గ్రామానికి చెందిన రాధిక, ప్రియాంక, వైష్ణవి గిర్మాపూర్ గ్రామ శివారులో మంగళవారం మేకలు మేపడానికి వెళ్ళారు.అక్కడే ఓ పొలంలో ఉన్న ఒక రాయిపై ఆడుకుంటూ ఉన్నారు. పొలంలో ఆడుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా ప్రమాదవశాత్తూ వైష్ణవి అనే అమ్మాయి అక్కడే ఉన్న గుంతలో పడిపోగా రాయి దొర్లుకుంటూ వచ్చి వైష్ణవి పైన పడింది.విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిన జేసీబీ సహాయంతో రాయిని తొలగించి వైష్ణవిని తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే వైష్ణవి మరణించిందని ధ్రువీకరించారు.ఈ ప్రమాద సంఘటనలో రాధిక అనే అమ్మాయికి కూడా గాయాలు అయ్యాయి.ఈ విషయమై మృతి చెందిన వైష్ణవి తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును చేస్తున్నట్లు పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

# తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకం



**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలుసుకుని శాలువాతో సన్మానించిన శేరి సతీష్ రెడ్డి,ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, మరియు పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి,తెలంగాణ పిసిసి అధిష్టానం వారు ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు. ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, బండి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడంలో అభినందిం చదగినవారన్నారు. అయన చేసిన కృషిని, ప్రజలపై చూపిన ప్రేమ, మరియు పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో బండి రమేష్ స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని,ఆయన నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.తన నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు ఐక్యంగా పని చేయాలని,మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు,గొప్ప విజయాలు బండి రమేష్ కి అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి,మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్,మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్,రామకృష్ణా రెడ్డి,గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ వార్డుల ఓటర్ లిస్టును సవరించాలి

■ కమిషనర్ కు వినతి పత్రం సమర్పణ

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది కోహిర్ మున్సిపాలిటీలో ఉన్నటువంటి 16 వార్డుల్లో రెండు రోజుల క్రితం పురపాలక శాఖ అధికారులు తయారు చేసిన ఓటర్ జాబితాలో వార్డులను సరైన క్రమపద్ధతిలో లేనందున ఓటర్ లిస్టును సరిచేయలని కోరుతూ మంగళవారం నాడు కోహిర్ మున్సిపాలిటీ కమీషనర్ కి పట్టణ అధ్యక్షుడు శంషీర్ అలీ, ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు శంషీర్ అలీ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మొహమ్మద్ ముజమ్మిల్,లు మాట్లాడుతూ..16 వార్డుల్లో తయారు చేసిన ఓటర్ జాబితాలో గందరగోళం నెలకొందని,దానిని సరిచేయడం కోసం స్థానిక నాయకులు,ప్రజల సహకారం తీసుకొని కుటుంబాన్ని, ఇంటి నెంబర్లను యూనిట్ గా చేసుకొని ఓటర్ జాబితాను రూపొందించి కుటుంబం మొత్తాన్ని ఒకే యూనిట్ గా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశామని, అధికారులు మరోసారి ఓటర్ జాబితాను పున:సమీక్షించి నూతన ఓటర్ లిస్టును సరిచేయలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్,మాజీ ఎంపిపి షౌకత్ అలీ,మాజీ ఎంపిటిసి అబ్దుల్ హన్నన్ జావిద్,మాజీద్ ఇంజినియర్,మాజీ మేంబర్ నగేష్, ఫైడ్ గుమ్మల్ అరుణ్ కుమార్, సతీష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంప్రజలపై భారం వెయ్యం

■ మున్సిపాలిటీ రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్





**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూర్ మున్సిపాలిటీ ప్రజల పైన భారం వెయ్యం అభివృద్ధి లక్ష్యంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కార్యాలయం మంగళవారం ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మీడియాకు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ..మున్సిపాలిటీలో అభివృద్ధికి సంప ద సృష్టించి పనులు వేగవంతం చేస్తామని మున్సిపల్ కమిషనర్ను మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించేందుకు పనులు వేగవంతం చేయాలన్నారు.అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ..సీజనల్ వ్యాధుల పట్ల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని,మంచినీటిని అందించే పైపులైన్ల లీకేజీని అరికట్టాలని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, శుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ షాపులను బహిరంగ వేలాలు నిర్వహించకుండా అంతర్గతంగా తీర్మానాలు చేసుకొని షాపులను ఉపయోగించుకుంటున్నారని ఆర్.డి విశ్వనాథం దృష్టికి తీసుకురాగా బహిరంగ వేలాలు నిర్వహించకుండా లోపల తీర్మానాలు చేసుకొని ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ,డిఈ నాసిర్,ఏఈ దినేష్ ,టిపిఓ రంగస్వామి,మేనేజర్ స్పృహలత,ఆర్ఐ మన్సూర్ భాష తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథం,కమిషనర్ ఎస్ లు సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు.

## శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ అండ ఎల్లవేళలా ఉండాలి

■ ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూర్ మండలం అల్లూరు గ్రామంలోశ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ ప్రతిష్ట కు గ్రామ టిడిపి నాయకుల ఆహ్వాన మేరకు మంగళవారం రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు,హాజరై అమ్మవారిని దర్శనం చేసుకుని అనంతరం గ్రామ టిడిపి నాయకులతో కలిసి గ్రామ ప్రజలకు శ్రీ సుంకుల అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలతో తులతూగి అండ దండ మీకు ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి తమడపల్లి విక్టర్,పల్లె రఘురామి రెడ్డి,సుధాకర్ రెడ్డి,పల్లె శివానందరెడ్డి రెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మొహిద్దిన్, పాములపాడు తెలుగు యువత అధ్యక్షుడు మధు కృష్ణ, వీరాపురం శివారెడ్డి,మధుసుధాన్ రెడ్డి,ఖాజా,కిరణ్,రసీద్,బిందు మాధవ్ బాలు,బిరవోలు శివన్న,సుబ్బా రాయుడు,వెంకట రాముడు,జగదీష్ సిదేశ్వరం వెంకటేశ్వర్లు,మున్న ,పుల్లయ్య మరియు నందికొట్కూరు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మంగళవారం రోజున రాయికల్ మున్సిపల్ పరిధిలో గల రెండవ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మాత శిశు సంక్షేమ శాఖ వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి మరియు 01, కుమ్మరి పెల్లి కేంద్రాలను తనిఖీ చేశారు.రాయికల్ II అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ రాయికల్ అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ నమోదు పెంచాలని అంగన్వాడి సెంటర్ లో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రంలోనే ఉండాలని మరియు వారికి నర్సరీ ఎల్కేజీ యూకేజీ మూడు తరగతులు అంగన్వాడి కేంద్రంలోని కంప్లీట్ అవ్వాలని ప్రవేట్ స్కూల్ కు దీటుగా అంగన్వాడి పని చేస్తుందని అంగన్వాడీలో ఉన్న పిల్లల మేధో శక్తి చాలా శక్తివంతంగా ఉంటుందని వారు ఆటపాటలతో విద్యను అభ్యసిస్తూ చిన్న కండరాలు పెద్ద కండరాలు అభివృద్ధి అవుతాయని మెదడు చాలా చురుగ్గా ఉంటుందని ప్రైవేట్ స్కూల్లో ఉన్న పిల్లలను పోలిస్తే అంగన్వాడిలో ఉన్న పిల్లల మెదడు పెరుగుదల చాలా చురుగ్గా ఉంటుందని వారికి ఆరోగ్యపరంగా వారి బరువులతో పిల్లల ఆరోగ్యం అంచనా వేయొచ్చు అని తక్కువ బరువులో ఉన్న పిల్లలకి అదనపు ఆహారం ఇస్తూ ప్రతిరోజు అంగన్వాడి స్కూల్ కు వచ్చిన పిల్లలకి ప్రతిరోజు ఒక పూట పోషకాహారంతో భోజనంతో



పాటు ప్రతిరోజు ఒక ఎగ్స్ మరియు స్నాక్స్ ఇస్తూ పిల్లలకి భట్టి చదువులు కాకుండా వారికి ఇష్టమైన విధానంలో కథలు మాటలు పాటలు ఆటలతో మెదడుకు భారం లేకుండా విద్యను అందించడం జరుగుతుంది.అందువల్ల పిల్లలకు మెదడుపై భారం లేకుండా ఎదుగుదల మీద బరువు లేకుండా పిల్లలు ఎదుగుదల చాలా చక్కగా మెరుగుపడుతుందని తెలియజేసినారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ఇంగ్లీష్ బోధనకు సంబంధించిన వర్క్ బుక్స్ వారు ఇంగ్లీష్ లో మాట్లాడే విధంగా పిల్లలను మెరుగుపరుచుతామని మరియు వారికి అసెస్మెంట్ కార్డ్ అనగా ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ స్కూల్ కి పిల్లల్ని పంపకుండా అంగన్వాడికే కచ్చితంగా నమోదు చేయాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మమతా, సూపర్వైజర్ పద్మావతి,అంగన్వాడీ టీచర్లు యు.రమాదేవి, ఎం.పద్మ ,ఆర్. సుమలత, బి.వనిత ,పద్మ, ప్రీస్కూల్ పిల్లలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలి

■ ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి మేము మీ పిల్లల్ని ప్రయోజకులను చేస్తాం

■ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బంగారు భవిష్యత్తు

■ విద్యను అభ్యసించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలి

■ ఎన్కతల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ప్రభు

**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, ఉన్నతమైన విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్నాయని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.రమేష్ జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం ప్రభు స్పష్టం చేశారు.మోమిన్ పేట్ మండలం,ఎన్కతల ప్రభుత్వ పాఠశాల,యుపిఎస్, హరిజనవాడ స్కూల్ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించిన 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా వారు ఈ వ్యాఖ్యలు చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా హెచ్ఎంలు గ్రామంలోఎన్కతల లో ఇంటింటికి తిరుగుతూ, ప్రభుత్వ పాఠశాలల ప్రత్యే కతలతో





ముద్రించిన కరపత్రా లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్తో పాటు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం కూడా అంది స్తున్నామని తెలిపారు. తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధనతో పాటు ,విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా బదీలీల ప్రక్రియ చేపట్టిన జిల్లా ఎస్పీ



■ క్రమశిక్షణ ఎంతో ముఖ్యం..ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

**నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా బదీలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదిలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ తెలిపారు.ఈ సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు.క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచిం చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదిలీలు చేశారు. పారదర్శకత,నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు.మొత్తం 101మందిలో ముగ్గురు ఏఎస్ఐ లకు,07 మంది హెడ్ కానిస్టేబుళ్లకు, 91 మంది కాని స్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా..ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు..రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు.స్పౌస్ (భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) అనారోగ్యంతో ఉన్న పోలీసుసిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు.బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు,డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్,స్పెషల్ బ్రాంచ్ సిఐ 1 మోహన్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ సీఐ 2 సూర్య మౌళి ,డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం

■ ఏటేటా పెరుగుతున్న సమస్యలు

■ కార్పొరేట్ స్కూళ్లకు మేలుచేసే చర్యలు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఏటేటా బంద్‌లు,ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని, ఎంఈవో పోస్టులను భర్తీ చేయడం విస్మరించిందని అంటున్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని, అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాలల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్వాహణ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాసే రీతిలో వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. ప్రభుత్వమే విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగడం లేదన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వసతుల లేమి సౌకర్యాల కరువుతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఉపాధ్యాయుల కొరత నేటికి తీరలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యపు ధోరణి విడనాడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుదలకు తక్షణమే చర్యలు చేపట్టనున్నారు. లేని పక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. మరోవైపు పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. 12న పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల తెరుఉకున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు సర్కారు బడుల్లో సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు తెరిచి మూడు వారాలు దాటినా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందడంలేదు. ఏటా ఇదే తంతు కొనసాగు తోంది. దీంతో బోధనకు ఆటంకం కలుగుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్త కాలను సమ కూర్చేవారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక హెచ్‌ఎంలు వాటిని తీసుకువెళ్లి విద్యార్థులకు అందించేవారు. కాగా ప్రస్తుతం పుస్తకాలు సగం వరకే రావడంతో వచ్చిన వాటిని అయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇవి కాక టాయ్‌లెట్‌లు మంచినీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణాల వంటి సమస్యలు ఉండనే ఉన్నాయి. వీటిని గ్రామాల వారీగా గుర్తించ పరిష్కరించాల్సి ఉంది. అప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయ.

## వరిరైతుకు కలసిరాని కాలం

■ అకాల వర్షాలకు తోడు..సర్కార్ నిర్లక్ష్యం

**గుంటూరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి.నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటింగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా కూలి కలిపితే బస్తాకు వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోతున్నారు. ఆర్‌బీకేలలో ఇంకా పూర్తి స్థాయిలో కోనుగోలు చేయడంలేదు. ధాన్యం ఆరబెట్టి తీసుకెళ్లడం సాధ్యం కాదని అంటున్నారు.

# ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న సమయం

■ ముందస్తు ఏర్పట్లో అధికార గణం

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మరికొన్ని రోజుల్లో ఆషాఢ మాసం రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాఢ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్తామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎలాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు.

Prinited, Published and owned by **Rathod Vinod Kumar** , Printed At **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town, Hyderabad Road, Sangareddy District, Telangana State 502220, Editor : **Rathod Vinod kumar**, **RNI**. No. APTEL/2009/29308, Cell: 9550021491, 8341021491, Email: expresstelugudaily@gmail.com